సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502
ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

సెప్టెంబర్ 28, 2018

**కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ పై బ్యారతీయ రిజర్వు బ్యాంకు నగదు జరిమానా విధింపు.**

ఆదాయం గుర్తింపు మరియు ఆస్తుల వర్గీకరణ (ఇన్కమ్ రికగ్నిషన్ అండ్ అసెట్ క్లాసిఫికేషణ్ - ఐరాక్) నిబంధనలు, మోసాలకు సంబంధించి నివేదించడం మరియు కరెంట్ (current) ఖాతాలు తీరిచే సమయంలో తగిన క్రమశిక్షణను పాటించడం, వీటికి సంబంధించి తమ ఆదేశాలను అమలుపరచ నందులకు భారతీయ రిజర్వు బ్యాంకు సెప్టెంబర్ 25, 2018 నాటి ఆర్డర్ ద్వారా కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ (ఆ బ్యాంక్) పై, ₹ 50 మిలియన్ల నగదు జరిమానా విధించింది. పై పేర్కొన్ననిబంధనలకు సంబంధించి తమ ఆదేశాలను అమలుపరచడంలో వైఫల్యంచెందినందులకు గాను బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, సెక్షన్ 47A (1)(c) మరియు సెక్షన్ 46 (4)(i) నిబంధనల క్రింద రిజర్వు బ్యాంకుకు దఖలుపరచబడిన అధికారాలతో, ఈ జరిమానా విధించడం జరిగింది.

ఈ చర్యను, నియంత్రణలు పాటించడంలో లోపాల మూలంగా మాత్రమే తీసుకోబడిందితప్ప, వారి ఖాతాదార్లతో జరిపిన ఏ లావాదేవీ లేదా ఒప్పందాల చెల్లుబడి మీద తీర్మానం చెప్పినట్లుగా భావింపరాదు.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్** అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/743**